క్లుప్తంగా

స్నానఘాట్ల పరిశీలన

పెదకళ్లేపల్లి(మోపిదేవి): మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 8వ తేదీన పెద్ద సంఖ్యలో భక్తులు రానుండటంతో పెదకళ్లేపల్లి స్నానఘాట్‌లో సమస్యలు రాకుండా చూడాలని మచిలీపట్నం ఆర్డీవో వాణి అధికారులను ఆదేశించారు. మండలంలోని పెదకళ్లేపల్లి కృష్ణానది స్నానఘాట్ల వద్ద పనులను మంగళవారం ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్సీ అధికారులను కృష్ణానది అంచున మేటవేసిన మట్టిని తొలగించి పుణ్యస్నానాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. సర్పంచ్ అరజా సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీ విద్య, డ్రైనేజీ ఏఈ హరీష్, గ్రామ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అరజా వెంకటేశ్వరావు, అరజా శ్రీకాంత్, వీఆర్వోలు, రమణ, వేణు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా విశ్వవిద్యాలయంలో మహిళలకు పోటీలు

కోనేరుసెంటర్: కృష్ణా విశ్వవిద్యాలయంలో మహిళా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యాన విద్యార్థినిలు, మహిళా సిబ్బందికి రంగోలి, చిత్రలేఖనం, ఫ్యాన్సీడ్రెస్, సోలోడ్యాన్స్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించారు. మహిళా సాధికారత విభాగం సమన్వయకర్త డాక్టర్ లంకా సుశీల ఆధ్వర్యాన ఆర్ట్స్ అండ్ సైన్సెస్ కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల, ఫార్మసీ కళాశాలలో ఈ పోటీలను నిర్వహించారు. విజేతలకు ఈ నెల 7వ తేదీ బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేయనున్నట్లు సుశీల తెలిపారు.

వృద్ధాశ్రమ నిర్మాణానికి రూ.85 వేల విరాళం



చల్లపల్లి: నిమ్మలతోటలో ఉన్న సీయోను వృద్ధుల ఆశ్రమ ఆవరణలో భవనం నిర్మాణానికి విద్యార్థులు విరాళం అందజేశారు. లక్ష్మీపురం శివారు రామానగరంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దోనేపూడి మురళీకృష్ణ, భవ్య జ్యోతి దంపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి రూ.85వేలు సహాయాన్ని మంగళవారం ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావుకు అందజేశారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

కోడూరు: కిడ్నీ సమస్యతో బాధపడుతున్న యువకుడి వైద్యఖర్చులకు వలంటీర్ సహకారంతో దాతలు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కొలుసు ఏసుబాబుకు రెండు కిడ్నీలు దెబ్బతినడంతో మంచానికే పరిమితమయ్యాడు. ఏసుబాబు పరిస్థితిని అదే గ్రామానికి చెందిన వలంటీర్ పేరే శ్రీనివాసరావు వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ద్వారా ప్రజలకు చేరవేసే ప్రయత్నం చేశాడు. దీంతో కొంతమంది దాతలు, శ్రీనివాసరావు స్నేహితులు, సచివాలయ సిబ్బంది స్పందించి ఏసుబాబు వైద్యఖర్చుల నిమిత్తం రూ.14 వేల నగదును మంగళవారం అందించారు.

పెదకళ్లేపల్లిలో ఉత్సవాలు ప్రారంభం

పెదకళ్లేపల్లి(మోపిదేవి): దక్షిణకాశీగా పేరుగాంచిన పెదకళ్లేపల్లిలోని శ్రీ దుర్గా, పార్వతీ సమేత నాగేశ్వరస్వామి వార్షిక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభించారు. దీనిలో భాగంగా ఉదయం ఆలయ ఏసీ ఎస్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యాన సూపరింటెండెంట్ బొప్పన సత్యనారాయణ.. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం 6 గంటలకు యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, అంకురారోపణ, రక్షాబంధన, దీక్షా వస్త్రధారణ, నవగ్రహ మండపారాధన, వాస్తు హోమం, పర్యగ్నికరణ, ధ్వజారోహణ, నంది ముద్దలు, బలిహరణ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి రాజాధిరాజ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు.

ఘనంగా అయ్యప్ప క్షేత్ర వార్షికోత్సవం

చల్లపల్లి: నిమ్మలతోటలో కొలువై ఉన్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప క్షేత్రం సప్తమ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకుడు అన్నవరపు పాండురంగారావు ఆధ్వర్యాన అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు భాను నంబూద్రి స్వామివారికి నవద్రవ్య అభిషేకాలు, కలశ పూజ, నవవిధ హారతులు జరిగాయి. భక్తులకు అన్నదానం చేశారు.

జగనన్న లక్ష్యం.. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- కోడూరులో పబ్లిక్ హెల్త్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన
- రూ.50 లక్షల అంచనాతో నిర్మించనున్న భవనాలు



భవన నిర్మాణాల ప్రారంభానికి పూజలు చేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

కోడూరు: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. కోడూరు పీహెచ్‌సీ వద్ద రూ.50 లక్షలతో నిర్మిస్తున్న పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాల నిర్మాణానికి మంగళవారం రమేష్‌బాబు శంకుస్థాపన చేశారు. వైద్యాధికారి ప్రతిమ అధ్యక్షతన జరిగిన సభలో రమేష్‌బాబు మాట్లాడారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారిలో రాష్ట్రంలోని విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో ఐదు మెడికల్ కళాశాలలను ప్రారంభించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రమేష్‌బాబు అన్నారు. ఇప్పటికే అన్ని సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత వైద్యశిబిరాలు పూర్తి చేసి రెండో విడత శిబిరాలు నిర్వహించి, గ్రామస్థాయిలో ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలందిస్తున్నట్లు చెప్పారు.
ఫ్యామిలీ డాక్టర్ ద్వారా ఇంటి వద్దకే ప్రజలకు వైద్య సేవలను అందిస్తున్న ప్రభుత్వం, ఆరోగ్య సురక్ష ద్వారా పేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించినట్లు రమేష్‌బాబు తెలిపారు. గర్భిణులు, బాలింతలతో పాటు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి పౌష్టికాహారాన్ని పూర్తిస్థాయిలో అందిస్తున్నట్లు చెప్పారు.

మళ్లీ వైఎస్సార్ సీపీదే విజయం

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీదే విజయమని రమేష్‌బాబు ధీమా వ్యక్తం చేశారు. కుల, మత, పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలను అమలు చేశామన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసిందని రైతులు, విద్యార్థులకు, మహిళలు, దివ్యాంగులకు ప్రభుత్వంగా అండగా నిలిచిందన్నారు. ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనపై సంతృప్తిగా ఉన్నారని, రమేష్‌బాబు చెప్పారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భవనాల నిర్మాణాలకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, పార్టీ జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, ఎంపీటీసీలు బడే గంగాధరరావు, తిమ్మన నాంచారయ్య, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కటకం కుటుంబరావు, సచివాలయాల మండల కన్వీనర్ కడవకొల్లు శ్రీనివాసరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నేడు కుట్టుమిషన్ల పంపిణీ

గూడూరు: మండలంలోని అర్హులైన 35 మంది లబ్ధిదారులకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ప్రేమాన్విత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

నగరాభివృద్ధికి సీఎం జగన్ చేయూత



డివైడర్ లైటింగ్ పనులు ప్రారంభిస్తున్న పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నం నగరాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక సహాయ సహకారాలు అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 31వ డివిజన్ శారదానగర్‌లో రూ. 18 లక్షలతో సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులను, మూడు స్తంభాల సెంటరు నుంచి హౌసింగ్‌బోర్డు రింగ్ వరకు సెంట్రల్ డివైడర్‌లో రూ. 50 లక్షలతో లైటింగ్ ఏర్పాటు పనులను మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, 31వ డివిజన్ కార్పొరేటర్ యండ్రపాటి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
కోనేరుసెంటర్: మారుమూల గ్రామాలను కూడా అభివృద్ధి చేయాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పేర్ని కిట్టు తెలిపారు. తాళ్లపాలెం-2, గోకవరం గ్రామాలకు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులతో చేపట్టనున్న సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు శ్రీకాకుళపు నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ మదిరి అశ్విని, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గెలుపే పేద వర్గాల విజయం



ఇంటిస్థలం హక్కు పత్రంతో ఎమ్మెల్యే వద్ద హర్షం వ్యక్తం చేస్తున్న దివ్యాంగుడు సాంబశివరావు

రేమాలవారిపాలెం(నాగాయలంక): జగనన్న గెలుపే పేద వర్గాల విజయమని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు చెప్పారు. రెవెన్యూ ఆధ్వర్యాన రేమాలవారిపాలెంలోని నాగాయలంక మార్కెట్ యార్డు ఆవరణలో మంగళవారం జగనన్న కాలనీల గృహ లబ్ధిదారులకు ఇంటి స్థలం హక్కు పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మండలంలోని 1,535మందికి హక్కు పత్రాల పంపిణీ చేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ టి.శ్రీనివాసరావు(ఇన్‌చార్జి), జెడ్పీటీసీ సభ్యుడు బుచ్చిబాబు, ఎంపీటీసీ స్వరూపరాణి, ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి బస్టాండ్ అభివృద్ధి పనులు



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మల్లికార్జునరెడ్డి తదితరులు

బంటుమిల్లి: బంటుమిల్లి బస్టాండ్ పరిధిలోని ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా సర్వీసులు, సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బస్‌స్టాండు అభివృద్ధి పనులకు ఎండీ సీహెచ్ ద్వారకాతిరుమలరావు, కృష్ణా రీజియన్ చైర్మన్ పిన్నింటి మహేష్‌లతో కలసి ఆయన భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ పెడన ఇన్‌చార్జి ఉప్పాల రాము, ఎంపీపీ వి.చినబాబు, జెడ్పీటీసీ ఎం.వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ కె. గంగాధర్, ఎంపీటీసీ ఎండీ కమాల్‌బాషా, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు సుజ్ఞానం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ పరిశోధన విద్యార్థికి ఫెలోషిప్

కోనేరుసెంటర్: కృష్ణా విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి ఎం.నిషాంత్ జాతీయ పరిశోధన ఫెలోషిప్‌నకు అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.జ్ఞానమణి మంగళవారం నిషాంత్‌ను అభినందించి సత్కరించారు. ఆఫ్రికా దేశాల్లో నల్ల జాతీయులు (బ్లాక్స్) పట్ల చూపుతున్న వివక్షపై చేసిన పోరాటానికి నోబెల్ బహుమతి పొందిన టాంజానియా దేశస్తుడు అబ్దుల్ రజాక్ గున్ రహ్‌పై డాక్టర్ బి.రాజు పర్యవేక్షణలో నిషాంత్ పరిశోధన చేయబోతుండటంపై గర్వించాలని వీసీ తెలిపారు. రిజిస్ట్రార్ శోభన్‌బాబు, పరిశోధనా విభాగం సమన్వయకర్త ఎస్.ఉష, పరీక్షల నియంత్రణ అధికారి కిరణ్‌కుమార్, సీడీసీ డీన్ రామశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



బహుమతులిస్తున్న పేర్ని జయసుధ, మేయర్ వెంకటేశ్వరమ్మ

మచిలీపట్నంటౌన్: స్థానిక గోల్డ్ కన్వెన్షన్ హాలులో మంగళవారం వాసవీక్లబ్ ఆధ్వర్యాన మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సుమారు 350 మంది మహిళలు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ముఖ్య అతిథిగా వచ్చిన స్థానిక ఎమ్మెల్యే పేర్ని నాని సతీమణి జయసుధ మాట్లాడుతూ తన కుమారుడు పేర్ని కిట్టు చిన్న వయసులోనే రాజకీయ అరంగేట్రం చేశారని, ఈ ఎన్నికల్లో అతన్ని అందరూ దీవించాలని కోరారు. మహిళా దినోత్సవానికి మహిళలు పెద్ద ఎత్తున విచ్చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, వాసవీక్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ఆర్థిక భరోసా

ప్రజాదీవెనలో ఉప్పాల రాము, హారిక



లంకలకలువగుంట గ్రామస్తులతో ఉప్పాల రాము, హారిక

పెడన: నవరత్న పథకాల ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఆర్థిక భరోసా కల్పించారని వైఎస్సార్ సీపీ పెడన ఇన్‌చార్జి ఉప్పాల రాము, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అన్నారు. ప్రజాదీవెనలో భాగంగా మండలంలోని లంకలకలువగుంట, ఉరివి గ్రామాల్లో మంగళవారం గడప గడపకు తిరుగుతూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలన్నారు. గ్రామస్తులు కొందరు పంట పొలాల్లో మినుముతీత పనుల్లో ఉండటంతో వారి వద్దకు వెళ్లి కరపత్రాలను అందజేశారు. గత ప్రభుత్వం కంటే ప్రజా సంక్షేమానికి మెరుగైన పరిపాలన అందించిన జగన్ ప్రభుత్వానికి అండగా ఉండాలని, ఫ్యానుకు ఓటేయాలని వారు కోరారు. హారిక, రాము మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకుందామన్నారు. ఎంపీపీ రాజులపాటి వాణి, వెంకటరామానాయుడు, రాజులపాటి అచ్యుతరావు, కొండవీటి నాగబాబు, కోన భూషయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి వెళ్లాలి

బంటుమిల్లి: కొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రి కావాలంటే ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో ప్రజల్లోకి వెళ్లడానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ వెలివెల చినబాబు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ డీఆర్‌కే శర్మ పర్యవేక్షణలో సర్వసభ్య సమావేశం జరిగింది. జెడ్పీటీసీ ఎం.వెంకటరమణ, వైస్ ఎంపీపీ ఓడిమి చిన్నారిబాబు, సీడీపీఓ ఎం.సముద్రవేణి, ఎంఈఓ త్రిపురసుందరీదేవి తదితరులు పాల్గొన్నారు.

పూర్తయిన పింఛన్ల పంపిణీ

చిలకలపూడి(మచిలీపట్నం): వైఎస్సార్ పింఛన్ల పంపిణీ మంగళవారంతో పూర్తయ్యింది. జిల్లాలో 2,45,350 మందికి పింఛన్లు అందజేయాల్సి ఉండగా 2,42,952 మందికి అందజేసి, 99.02 శాతం సాధించారు. పెనమలూరు 99.33, ఉయ్యూరు 99.28, గుడ్లవల్లేరు 99.23 శాతం పంపిణీ చేసి జిల్లాలో మొదటి మూడు స్థానాలు సాధించినట్లు డీఆర్డీఏ పీడీ ప్రసాద్ తెలిపారు. బందరులో 99.17 శాతం పింఛన్లు ఇచ్చారు

పెదకళ్లేపల్లికి ప్రత్యేక బస్ సర్వీసులు

అవనిగడ్డ: మహా శివరాత్రి సందర్భంగా పెద కళ్లేపల్లి పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు అవనిగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అవనిగడ్డ, మచిలీపట్నం నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులను ఈ నెల 7 నుంచి ఎనిమిదో తేదీ వరకు నడపనున్నట్లు పేర్కొన్నారు.

రెండు దుకాణాల్లో చోరీ

పెడన: నందమూరు గ్రామంలో రెండు దుకాణాల్లో చోరీ జరిగింది. సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘటనపై మంగళవారం పెడన పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలోని బాజీ మొబైల్ షాపు.. స్టుడియోలో పెద్ద కెమెరా, చిన్నకెమెరాలు రెండు పోయాయి. ఇదే దుకాణం పక్కన ఉన్న కిరాణాదుకాణంలో నగదు మాయమైంది. చోరీలపై మురాల బాజీ, పరసా నాగసిద్దేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్ఐ సూర్యశ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లయన్స్ నిర్విరామ సేవ

చల్లపల్లి: లయన్స్ క్లబ్ నిర్విరామంగా ప్రజా సేవ చేస్తోందని లయన్స్ డిస్ట్రిక్ట్-316డీ గవర్నర్ జేఎస్ శంకర గుప్తా అన్నారు. మంగళవారం స్థానిక కోమలానగర్‌లోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అధికారిక పర్యటన సమావేశం జరిగింది. శంకర గుప్తా మాట్లాడుతూ నియోజకవర్గంలో లయన్స్ క్లబ్ శాఖలన్నీ మూతబడినా, లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి వీఆర్‌కే నగర్ శాఖ ఒక్కటే నిర్విరామంగా ప్రజా సేవ చేస్తోందన్నారు. అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మోపిదేవి వెంకటేశ్వరరావు, కార్యదర్శి రాయపాటి రాధాకృష్ణ, జిల్లా పెద్దలు నర్రా సాయిబాబు, ముమ్మనేని రాజకుమార్ (నానీ), తగిరిశ సాంబశివరావు పాల్గొన్నారు.

మరో అవకాశం ఇవ్వండి అన్నలా అండగా ఉంటారు

వైఎస్సార్ సీపీ బందరు ఇన్‌చార్జి పేర్ని కిట్టు



మాట్లాడుతున్న పేర్ని కిట్టు

కోనేరుసెంటర్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇస్తేనే ఇన్ని కుటుంబాలను ఆదుకున్నాడు అదే మరో అవకాశం ఇస్తే అన్నలా అన్ని కుటుంబాలకు అండగా నిలుస్తారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కిట్టు తెలిపారు. తాళ్ళపాలెం గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామ స మాఖ్య సంఘాల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చేయూత ద్వారా ఏటా 18,000 తమ ఖాతాల్లో జమ చేసి వేలాది మంది అక్కాచెల్లెమ్మలకు అండగా నిలిచాడన్నారు. రుణమాఫీ ద్వారా కోట్ల రూపాయలు తమ ఖాతాల్లోకి వేసి మరింత ధైర్యాన్ని కల్పించిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వాలిశెట్టి రవిశంకర్, కానూరు పీఏసీఎస్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, సర్పంచ్ మదిరి అశ్విని, ఉపసర్పంచ్ జొన్నల సుబ్బలక్ష్మి, మత్స్యకార సంఘం అధ్యక్షుడు వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బేడా(బుడగ)జంగం సంఘం పెడన కమిటీ అధ్యక్షుడిగా వాకలయ్య



నూతన కమిటీ సభ్యులు

పెడన: బేడా(బుడగ)జంగం సంఘం వెల్ఫేర్ సొసైటీ కమిటీ హాల్లో మంగళవారం బేడా(బుడగ)జంగం యూనియన్ ఆధ్వర్యాన మంగళవారం బీబీజే సంఘ పెద్దలు, స్థానిక బేడా(బుడగ)జంగం సంఘం సభ్యుల సమక్షంలో పెడన సంఘం నూతన అధ్యక్షుడిగా పస్తం వాకలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ సిరిగిరి విజయరాజు, సెక్రటరీ పస్తం పైడేశ్వరావు, జాయింట్ సెక్రటరీ బైలపాటి నాని, కోశాధికారి పస్తం అబ్రహం, సలహాదారులు పస్తం మహాలక్ష్ముడు, బైలపాటి తుకరం, సభ్యులు పుట్ట సురేష్, కల్యాణి దాసు, పస్తం సుందరబాబు, టేకు రాజశేఖర్‌లను ఎన్నుకున్నారు. ఈ మేరకు వాకలయ్య మాట్లాడుతూ నూతన కమిటీ ద్వారా సంఘాన్ని బలోపేతం చేస్తానని, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కట్టుబడి ఉంటామన్నారు. కార్యక్రమంలో బేడా(బుడగ)జంగం హక్కుల పోరాట సమితి కృష్ణా జిల్లా ప్రెసిడెంట్ సిరిగిరి నాంచారయ్య, కమిటీ పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సారా తయారీదారుడి అరెస్ట్

కోనేరుసెంటర్: సారా తయారీకి పాల్పడుతున్న ఓ వ్యక్తిని సెబ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. గ్రామాల్లో కొంత మంది సారా తయారీకి పాల్పడుతున్నట్లు అందిన సమాచారంతో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ సత్యనారాయణ, ఎస్సైలు జి.రాజశేఖర్, సీహెచ్ స్వామిరెడ్డి ఇతర సిబ్బంది సోదాలు నిర్వహించారు. వీటిలో బైరాగిపాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సారా కాస్తుండగా అతన్ని పట్టుకున్నారు. అతని నుంచి 45 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని 100 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేశారు. దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ సత్యనారాయణ పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. మచిలీపట్నము

బహిరంగ వేలము ప్రకటన

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి. హెడ్ ఆఫీస్ : మచిలీపట్నము, మచిలీపట్నం బ్రాంచినకు ఈ దిగువ తెలిపిన బకాయిదారుల నుండి బకాయిపడిన సొమ్ము రాబట్టుకొనుటకు D.R/O.S.D. గారి ద్వారా జారీ చేయబడిన **E.Ps** దాఖలా కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు, మచిలీపట్నం బ్రాంచి వద్ద ది. 12.03.2024వ తేదీ ఉదయము గం.11.30 ని.లకు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని బహిరంగ వేలము వేయబడునని యిందు మూలముగా యావన్మందికి తెలియపర్చడమైనది.

వేలము వేయబడు బకాయిదారుని పేరు వారి యొక్క స్థిరాస్థుల వివరములు

వ. నెం.	ఇ.పి. నెం.	బకాయిదారుని పేరు, తండ్రి / భర్త	జామీనుదారుని పేరు	స్థిరాస్తి ఉన్న గ్రామము	ఆర్.యస్. నెం.	విస్తీర్ణము	సమయము
1.	248/2019-20 Amt. 23,64,999/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల పార్వతి W/o. నాగేశ్వరరావు	కాగిత విజేత	పెడన	380/4, 380/5,6, 380/7	7744 చ.గజములు / య. 1.60 సెంట్లు	ది. 12-03-2024 మంగళవారం ఉదయం గం. 11.30 ని.లకు
2.	249/2019-20 Amt. 34,48,413/- + వడ్డీ + ఖర్చులు	తూము వెంకట సుబ్బారావు S/o. చిట్టిబాబు	కాగిత విజేత & దొడ్డిపట్ల పార్వతి	పెడన			
3.	256/2019-20 Amt. 34,54,171/- + వడ్డీ + ఖర్చులు	తూము రాజరాజేశ్వరి W/o. వెంకట సుబ్బారావు	కాగిత విజేత & దొడ్డిపట్ల పార్వతి	పెడన			
4.	247/2019-20 Amt. 34,47,990/- + వడ్డీ + ఖర్చులు	తూము నాగ వెంకట లక్ష్మీ కిషోర్ S/o. వెంకట సుబ్బారావు	కాగిత విజేత & దొడ్డిపట్ల పార్వతి	పెడన			
5.	255/2019-20 Amt. 31,53,923/- + వడ్డీ + ఖర్చులు	తూము కిరణ్ కుమార్ S/o. వెంకట సుబ్బారావు	కాగిత విజేత & దొడ్డిపట్ల పార్వతి	పెడన			
6.	301/2018-19 Amt. 28,44,413/- + వడ్డీ + ఖర్చులు	పూదా లక్ష్మణస్వామి S/o. బసవయ్య	కాగిత విజేత దొడ్డిపట్ల పార్వతి పూదా నాగభాస్కరరావు పూదా ప్రసాదరావు	బోడవరం నేలకొండపల్లి బోడవరం	286/4, 25/1, 25/3, 26/1 28/1, 43/14 285/3	య. 4.76 సెంట్లు	ది. 12-03-2024 మంగళవారం ఉదయం గం. 12.30 ని.లకు
7.	302/2018-19 Amt. 28,42,134/- + వడ్డీ + ఖర్చులు	పూదా నాగ భాస్కరరావు S/o. లక్ష్మణస్వామి	కాగిత విజేత దొడ్డిపట్ల పార్వతి పూదా నాగభాస్కరరావు పూదా ప్రసాదరావు	నేలకొండపల్లి	31/3, 31/4, 31/5, 43/14	య. 3.35 సెంట్లు	
8.	204/2023-24 Amt. 59,27,460/- + వడ్డీ + ఖర్చులు	పూదా ప్రసాదరావు S/o. లక్ష్మణస్వామి	కాగిత విజేత దొడ్డిపట్ల పార్వతి పూదా లక్ష్మణస్వామి పూదా నాగభాస్కరరావు	నేలకొండపల్లి	6/5ఎ, 6/5బి, 6/5సి, 6/1ఎ, 6/2ఎ, 28/4, 27/3, 27/1బి	య. 4.11 సెంట్లు	
9.	211/2023-24 Amt. 60,18,834/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల బసవ మల్లయ్య S/o. వెంకట సుబ్బారావు	కాగిత విజేత దొడ్డిపట్ల పార్వతి పూదా నాగభాస్కరరావు పూదా లక్ష్మణస్వామి పూదా ప్రసాదరావు	పెడన, బోడవరం నేలకొండపల్లి	6/5ఎ, 6/5బి, 6/5సి, 6/1ఎ, 6/2ఎ, 28/4, 27/3, 27/1బి	య. 4.11 సెంట్లు	ది. 12-03-2024 మంగళవారం ఉదయం గం. 12.30 ని.లకు
10.	205/2023-24 Amt. 60,11,687/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల వెంకటేశ్వరరావు S/o. వెంకట సుబ్బారావు	- డిటో -	- డిటో -	వ. నెం. 1 నుండి 8 క్రమ ఎదురుగా చూపబడిన స్థిరాస్తులు	వ. నెం. 1 నుండి 8 క్రమ ఎదురుగా చూపబడిన విస్తీర్ణములు	
11.	206/2023-24 Amt. 60,22,909/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల సత్యనారాయణ S/o. వెంకట సుబ్బారావు	- డిటో -	- డిటో -			
12.	208/2023-24 Amt. 60,13,734/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల కోటమల్లికార్జునరావు, S/o. బసవమల్లయ్య	- డిటో -	- డిటో -			
13.	207/2023-24 Amt. 60,26,467/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల శ్యామల W/o. వెంకటేశ్వరరావు	- డిటో -	- డిటో -			
14.	209/2023-24 Amt. 60,10,138/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల మసానమ్మ W/o. బసవమల్లయ్య	- డిటో -	- డిటో -			
15.	246/2023-24 Amt. 31,42,582/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల పార్వతి W/o. సత్యన్నారాయణ	- డిటో -	- డిటో -			
16.	212/2023-24 Amt. 60,17,612/- + వడ్డీ + ఖర్చులు	దొడ్డిపట్ల వరలక్ష్మి W/o. కోటి మల్లికార్జునరావు	- డిటో -	- డిటో -			
17.	210/2023-24 Amt. 60,12,038/- + వడ్డీ + ఖర్చులు	సమ్మెట వెంకట రామయ్య S/o. శివరామకృష్ణ	- డిటో -	- డిటో -			

వేలము షరతులు: 1. వేలము పాటలో పాల్గొనువారు రూ.1,00,000/- (అక్షరాల లక్ష రూపాయలు) ముందస్తు ధరావతుగా చెల్లించవలెను. (E.M.D.) ధరావతు చెల్లించు వారు ఆధార్ కార్డు - పాన్‌కార్డు జిరాక్సు జతపరచవలెను. వేలము పూర్తి అయిన తదుపరి ధరావతు సొమ్ము తిరిగి ఇవ్వబడును. 2. సదరు బహిరంగ వేలములో మామూలు షరతులకు లోబడి అందరికన్నా ఎక్కువగా పాడిన పాటదారుని పేర స్థిరాస్తిని కొట్టివేయబడును. 3. వేలము నందు పాల్గొనుటకు ముందుగా స్థిరాస్తులను అన్నియు స్వయంగా పరిశీలించుకొనవలెను. 4. వేలము వేయబవు స్థిరాస్తి స్వభావము మరియు నిర్ధారణ వేలము నందు పాల్గొను వారు పూర్తి బాధ్యత వహించవలెను. 5. వేలము నందు పాల్గొనువారు స్వయముగా పాల్గొనవలెను. అలాకాకుండా ఇతరుల పేరున బహిరంగవేలములో పాల్గొనువారు వేలము పాడువారు వద్దనుండి వ్రాతపూర్వకముగా లెటరు తీసుకొనిరావలెను. 6. వేలము పాట పాడుకొన్న వారు పాట మొత్తములో రూ. 100/-లకు 15% చొప్పున వెంటనే డిపాజిట్ చేయవలెను. మిగిలిన 85% మొత్తమును 15 రోజులలోపు పూర్తిగా చెల్లించవలెను. అట్లు చెల్లించని యెడల 15% తిరిగి ఇవ్వబడదు. 7. బహిరంగ వేలములో పాల్గొని హెచ్చుపాటదారు అయిన వారు స్టాంపు డ్యూటీని వారే చెల్లించవలెను.8. వేలం జరిగిన తేదీ నుండి 30 రోజుల తర్వాత మాత్రమే **Sale Confirmation** మరియు **Sale Certificate** ను **Deputy Register / Officer on Special Duty** వారిచే జారీచేయబడును. 9. ఎటువంటి కారణములు తెలుపకనే వేలమును వాయిదా వేయుటకు మరియు వేలమును రద్దు పరచుటకు సేల్ ఆఫీసర్ వారికి పూర్తి అధికారము కలదు. 10. ఆసక్తి కలిగిన వారు ఇతర వివరములకు బ్యాంకు పనిచేయు వేళల యందు ఈ క్రింది వారిని సంప్రదించగలరు.

బ్రాంచి మేనేజర్, కె.డి.సి.సి. బ్యాంకు
మచిలీపట్నంబ్రాంచి, సెల్: 9949688362

(సం/-) టి.రాఘవరావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ / సేల్ ఆఫీసర్
కె.డి.సి.సి. బ్యాంకు లిమిటెడ్, నూజివీడు, సెల్ నెంబర్: 9848735350